# గడ్డి పోచ

వేమూరి సీతారామశాస్త్రి




"మీకు బాబాలంటే యెలాంటి అభిప్రాయం వుంది" అనడిగాడు అప్పకవి; వొకనాటి సాయంకాలం చలాన్ని చూసి.

ఆ ప్రశ్న నన్నడగడు అప్పకవి. నా అభిప్రాయాలు అతనికి తెలుసు. నేనూ సింహాచలం, అప్పకవి ముగ్గురం మూడు ప్రాంతాల నుండి వొకే ఆఫీసులో పని చేయడానికి తలలు అమ్మేసుకున్నాం.

సాయంకాలం రోజూ మురళీకృష్ణా లంచ్ హోమ్‌లో కాఫీ త్రాగి బొంకుల దిబ్బ మీద నిలబడి యేదో విషయం పై మాట్లాడుకోవటం అలవాటు.

యే సాయంకాలం యే ప్రసంగం వస్తుందో మాకే తెలియదు. యెవరో వొక మహానుభావుడు పాద యాత్ర చేస్తూ పట్టణాన్ని పవిత్రం చేశాడని పేపర్లో వార్తపై ఆరోజు చిత్రంగా మా ప్రసంగం మలుపు తిరిగింది.

చలం యిబ్బందికరంగా నావేపు చూశాడు దూరంగా మూడు కోవెళ్ళలో గంటలు మోగుతున్నాయి. చలం మౌనాన్ని చూసి మళ్ళా ప్రశ్నించాడు అప్పకవి.

"చెప్పక తప్పదా!" అన్నాడు చలం యిబ్బందిగా.

"చెప్ప నీ అభిప్రాయం చెప్పటంలో తప్పేముంది" అన్నాను చలానికి వత్తాసు యిస్తూ. నా మాటలతో చలానికి ధైర్యం వచ్చింది. చలం యేం చెబుతాడో నాకు తెలుసు. మేం యిద్దరం పూర్వ పరిచితులం.

"నాకు నమ్మకం లేదు" అన్నాడు చలం నిదానంగా.

ఆశ్చర్యంగా చూశాడు అప్పకవి.

"యేం ? యెందువలన నమ్మకంలేదు" రెట్టించి అడిగాడు.

"అది చెప్పాలంటే చాట భారతమంత అవుతుంది" అన్నాడు చలం కొంచెం కోపంగా.

అప్పకవి మాట్లాడలేదు. అతనికి కోపం వచ్చింది. జీవితం అతనికి వడ్డించిన విస్తరి. భార్య మహిళా కళాశాలలో లెక్చరరు. యిద్దరికీ కలసి సుమారు పదిహేను వందలకు పైగా వస్తుంది. పిల్లా పీచుకా యెవ్వరూ లేరు ఆఫీసులో అతనంటే అందరికీ మంచి గౌరవం. కావాలంటే ఆఫీసులో కొంతమందికి త్రుణమో పణమో. వడ్డీ లేకుండా డబ్బు అప్పిస్తాడు. అతనింటినిండా బాబాలు స్వాములు, దేవుళ్ళ నిలువెత్తు సైజులో గోడల్ని అలంకరించి ధూపదీప నైవేద్యాల్ని అందుకుంటూ చిరునవ్వు నవ్వుతాయి.

"నాకొంచెం పనివుంది. మా శ్రీమతిని లేడీడాక్టరు వద్దకు తీసికెళ్ళాలి" అంటూ చివాల్న లేచిపోయాడు అప్పకవి.

"కొంపతీసి అతనికిగాని కోపం రాలేదు కదా" అన్నాడు నావేపు చూస్తూ చలం.

నేను నవ్వేశాను చలం భుజం తట్టి.

* * *

నాలుగు రోజుల తర్వాత ఆఫీసులో నా సీటు దగ్గరకు వచ్చాడు చలం.

"నిజంగానే కోపం వచ్చింది అప్పకవికి నామీద" అన్నాడు. నాకు ఆశ్చర్యం వేసింది. ఆరోజు తర్వాత మేం మామూలుగానే కలుసుకుంటున్నాం. మాట్లాడుకుంటున్నాం.

"యెలా అనుకుంటున్నావ్."

# గడ్డిపోచ

## ఎడారిలో కూరగాయలా?

మూడోవంతు సముద్రం పోగా మిగిలిన భూమిమీద మళ్ళీ మూడోవంతు ఎడారి మయంగా వుంది! జపాన్‌లోని "యెడారి అభివృద్ధి సంస్థ" వారు యీ "మరు భూమి"లో కూరగాయల తీగెలను పెంచాలన్న తీవ్రతరమైన కృషి ప్రారంభించారు. దీనికి వారు మధ్యప్రాచ్య దేశాలలో ఎడారి నగరమైన "అబూ ధబీ" పరిసరాలను యెంచుకుని, అక్కడ ఆరు ఎకరాల మేర— ఒక కూరగాయల క్షేత్రాన్ని తయారు చేశారు. అందులో జపాన్ నుంచి తెచ్చిన ఉల్లిపాయలు, కాబేజీ, టమోటాలు లాంటి కూరగాయల మొక్కలను పొదులను పుష్టిగా పెంచగలిగారు. ఇది ఎట్లా చేశారయ్యా? అంటే ఎడారిలో కురిసిన వర్షాన్ని అందులోకి యింకి యిగిరి పోకుండా పైన ఒక రసాయనిక పొర ఏర్పాటు చేశారు. చెట్లకి, పొదులకి, మనుషులకు పెట్టినట్లు "డ్రిప్" పద్ధతిన నీళ్ళు పెట్టి—లోపలికి ఎక్కించారు!

"యేంలేదు. ఇంట్లో అందరికీ జ్వరాలు డాక్టరు దగ్గరకు వెడితే మందుల లిస్ట్ రాసిచ్చాడు. కొంచెం డబ్బు కావల్సివచ్చింది వొక అరవై రూపాయలు సర్దమన్నాను. లేదన్నాడు" అన్నాడు దిగాలుగా.

చలం పరిస్థితి నాకు తెలుసు. మాధ్యమిక తరగతికి చెందిన కుటుంబానికి ప్రతినిధి. బరువు బాధ్యతలు యెక్కువ. అప్పుడప్పుడు అప్పకవి దగ్గర డబ్బు తీసుకుంటూ వుండటం తిరిగి జీతాలందిననాడు యిచ్చివేయటం రివాజు.

"సర్లే యేం చేస్తాం. నా దగ్గర వొక యిరవై రూపాయలు వున్నాయి సర్దుకో" అన్నాను డబ్బు యిస్తూ. నాకు ఆ క్షణంలో అప్పకవి అంటే అసహ్యం వేసింది. పోనీ అతని దగ్గర లేదు, అని అనుకుందామంటే గంట క్రితమే పండుగ అడ్వాన్సు తీసుకున్నాడు. వేరుగా వెళి అడుగుదామనుకున్నాను గానీ తమాయించుకున్నాను.

ఆ రోజు సాయంకాలం కాఫీ త్రాగుతున్నాం.

"ఆ రోజు డబ్బు అడిగితే లేదన్నాను. పాపం డబ్బుకు ఎంత యిబ్బంది పడ్డావో యిందు...యీ పందరూపాయలూ ఉంచు" అంటూ అప్పకవి చలం చేతికి యివ్వబోయాడు వంద నోటును. చలం తటపటాయించాడు. తీసుకోవడానికి కాదు. నెలాఖర్న యివ్వలేనేమోనన్న భయంతో. ఆ మాటే బయట కనేశాడు. "ఫర్వాలేదులే. ఈనెల కాకపోతే వొచ్చే నెలాఖర్లో రెండు వాయిదాలుగా యియ్యి" అన్నాడు అప్పకవి చిరునవ్వుతో.

చలం డబ్బు తీసుకున్నాడు. ఆ తర్వాత మాకు మరేమీ చర్చించడానికి అవకాశం లేకపోయింది. ఆ రోజు అప్పకవికి భజన కార్యక్రమం వుంది. అందువలన భార్య రిక్షాలో వస్తే మందిరం వైపు వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత

"ఇది కలా నిజమా..." అన్నాను చలం వేపు చూస్తూ. అప్పకవి ప్రవర్తన నాకర్థం కాలేదు.

"నిజమే!" అన్నాడు చలం నవ్వి.

"అసలేం జరిగింది."

"నిన్న వుదయం అతని సీటు దగ్గరకు వెళ్ళాను. 'సారీ! అప్పకవి! అపచారం చేశాను. అలా అన్నందువల్ల కాబోలు మా యింట్లో అందరికీ జ్వరాలు. నేను మానసికంగా చాలా బాధ పడుతున్నాను. అపరాధమే జరిగింది' అని అన్నాను" అని చెప్పాడు.

"ఆ తర్వాతేం జరిగింది" కుతూహలంగా అడిగాను.

"అప్పకవి ముఖం వికసించింది; మధ్యాహ్నం లంచవర్లో రిక్షాలో యింటికి వెళ్ళి కొంచెం విభూతి తెచ్చి యిచ్చాడు; యింట్లో జ్వరాలు పడ్డ వాళ్ళను నొసట ధరించమని. యిదీ అసలు జరిగిన సంగతి" అన్నాడు చలం నవ్వి.

"అయితే నీ అభిప్రాయాలు మార్చుకున్నావా?" అనడిగాను సందేహాత్మకంగానే.

"లేదు. చిన్న సవరణలు చేసుకున్నాను" అన్నాడు చలం.

"అంటే" బోధపడక నేను వేసిన ప్రశ్న.

"అలాగ నమ్మకం వున్నట్లు నటించకపోతే దైనందిన కార్యక్రమాలలో యేదైనా అకస్మాత్తుగా లోటు పాటులు వస్తే తట్టుకోలేం యిలాంటి అభిప్రాయ భేదాల వల్ల యెవ్వరు సాధించింది యేమీ లేకపోయినా అతను చేసే ఆర్థిక సహాయం కుంటుపడి పోతుంది" అన్నాడు నవ్వి.

ఆ నవ్వు తుఫాను తాకిడికి తల వంచుకుని, తర్వాత తల యెత్తిన గడ్డిపోచ నవ్విన నవ్వులా వుంది. అప్పటికి గానీ నాకు అసలు లింకు బోధపడలేదు.

## మాస్కోలో 'జవేరి సిస్టర్స్'

సెప్టెంబర్‌లో భారతదేశం నుండి వచ్చిన 'జవేరి సిస్టర్స్' డాన్సుకంపెనీ మాస్కోలోని రోస్సియా నృత్య ప్రదర్శన శాలలో ప్రదర్శనలు యిచ్చింది. రెండున్నర వేల మంది పట్టే యీ మందిరం ప్రేక్షకులతో కిటకిటలాడి పోయింది. భారత జాతీయ ప్రదర్శన చూడడానికి వచ్చిన ప్రేక్షకుల కోసం యీ డాన్సు కంపెనీ అనేక నృత్య ప్రదర్శనలిచ్చింది.

ఈ కంపెనీ నాయకురాలు రంజనా జవేరి నొవొస్తి విలేఖరితో మాట్లాడుతూ తాను సోవియట్ యూనియన్ సందర్శించడం యిది మూడవ పర్యాయమని చెప్పారు. "మేము పూర్వం వచ్చినప్పుడు భారతీయ ఆచారాల్ని, సంప్రదాయాల్ని, సంస్కృతిని పోలి వున్న ఆచార, సంస్కృతి, సంప్రదాయాలు గల ప్రాంతాలలో పర్యటించాము. ఈ పర్యాయం భారతీయ కళ అంతగా తెలియని ఉత్తర ప్రాంతాలకు వెళ్ళాం. మా నృత్యాన్ని ప్రజానీకం ఎలా అర్థం చేసుకుంటారోనని మేము కొంత భయపడ్డాం. కానీ, మేము విచారించవలసిన పనిలేదు. కారణం మా నృత్య ప్రదర్శనలన్నీ అత్యంత విజయవంతంగా జరిగాయి. ప్రతిచోటా ప్రేక్షకులతో మేము సత్సంబంధాలు నెలకొల్పుకున్నాం" అని ఆమె అన్నారు